నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కెరమెరి, ఏప్రిల్ 2: మండలంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ సబ్ ఇంజనీర్ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పాత విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

రెబ్బెన, ఏప్రిల్ 2: సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అందుకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉందని, సింగరేణి ప్రాంత యువతీయువకులు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. కాస్మటాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సోలార్ టెక్నీషియన్, సెల్‌ఫోన్ టెక్నీషియన్, టూ వీలర్ మోకానిక్, ఆర్క్ అండ్ గ్యాస్ వెల్డింగ్, కంప్యూటర్ అండ్ డీటీపీ, ఎల్ఎంవీ డ్రైవర్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ తదితర కోర్సులపై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. కాస్మటాలజీ కోర్సు ఎస్ఎస్‌సి లేదా ఎటువంటి విద్యార్హత లేకపోయిన ఇతర కోర్సులకు డిగ్రీ, డిప్లమా, ఐటిఐ, పదవ తరగతి ఉండాలని సూచించారు. ఆసక్తి అర్హత కలిగిన వారు ఈ నేల 15వ తేదిలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, గోలేటి ఎంవీటీసీలో సంబంధిత అప్లికేషన్ మరియు సర్టిఫికెట్స్‌తో దరఖాస్తు అందించాలని సూచించారు.

కేసు నమోదు

దహెగాం, ఏప్రిల్ 2 : మండలంలోని ఒడ్డుగూడ కు చెందిన యువతి అదృశ్యం అయినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆమె మార్చి 31న రాత్రి ఇంటి నుంచి వెళ్లి పోయిందని కుటుంబ సభ్యులు వారి బంధువులలో వెతికారు. అయినా ఆచూకి దొరుకకపోవడంతో మంగళవారం యువతి తండ్రి దేవాజి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హనుమాన్ దీక్ష స్వీకరణ

హనుమాన్ మాల వేసుకుంటున్న భక్తులు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ వీరాంజనేయా స్వామి ఆలయంలో 150 మంది హనుమాన్ భక్తులు భక్తి శ్రద్ధలతో అర్ధమండల దీక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీషశర్మ, శేఖరశర్మ, శ్రీనివాసశర్మ, మహేష్ శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహపూజ, ఆంజనేయస్వామికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామపూజ, అనంతరం దీక్షాపరులకు మాలధారణ కార్యక్రమాన్ని అత్యంత కన్నులపండువగా నిర్వహించారు. దీక్షా కాలంలో స్వాములు పాటించవల్సిన నియమ నిబంధనలను భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పిన్న వివేక్, రూప్ నార్ రమేశ్, ఎకిరాల శ్రీనివాస్, కృపాల్, వనం మధుకర్, సుధాకర్, నారాయణమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

బాలల పఠన దినోత్సవం

రెబ్బెన, ఏప్రిల్ 2: మండలం పులికుంట కాలనీలో గల ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలల పఠన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠన అవశ్యకత, పుస్తకాలు చదవటం వలన వచ్చే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రీడ్ టూ రూమ్ మండల ఇన్‌చార్జి శ్రీనివాసచారి హాజరు అయ్యారు.

నవగ్రహ విగ్రహాల అందజేత

ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 : జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయానికి మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ దంపతులు పంచలోహ నవగ్రహ విగ్రహాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శిరీష్ శర్మ నవగ్రహ విగ్రహాలకు అభిషేకం, పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు. ఆలయానికి విగ్రహాలను అందించడం అదృష్టంగా బావిస్తున్నానని బాలేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వివేక్, జీవన్, నారాయణమూర్తి, యాదగిరి, శ్రీనివాస్, మధు, భూమేందర్, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

ఉద్యోగ విరమణ పొందిన సాజీద్‌ను సన్మానిస్తున్న ఎస్పీ సురేశ్‌కుమార్, ఏఎస్పీ ప్రభాకర్‌రావు

ఆసిఫాబాద్, ఏప్రిల్2 : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనివార్యం అని ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. ఎఆర్ఎస్సై ఎస్‌కే ఆహ్మద్, హోంగార్డ్ సాజిద్‌లు ఉద్యోగ విరమణ పొందడంతో మంగళవారం ఏఆర్ హెడ్‌క్వార్టర్‌లో వారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. ప్రజా రక్షణ కోసం తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా పోలీసులు పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీలు సదయ్య, కరుణాకర్,సీఐలు,ఆ ర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 2: పార్లమెంట్ ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. బూరుగూడ సమీపంలోని రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఆర్డీవో సురేశ్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది పోలింగ్ సందర్భంగా నిర్వర్తించాల్సిన విధులను వివరించారు. పీవో డైరీ, 17సీ, ఈవీఎం, వీవీ ప్యాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటర్లతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం కోసం ఫారం 12ను తప్పనిసరిగా నింపి సమర్పించాలన్నారు. పోలింగ్ విధులపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మెరుగైన వైద్యం అందించాలి

ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగులకు సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను డీఎంహెచ్‌వో తుకారాంతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. దవాఖానలోని పలు వార్డులు, రిజిస్టర్లు, రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత నుంచి రక్షించేందుకు చర్యలు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 2 : వేసవిలో అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలను ఎండ తీవ్రత నుంచి రక్షించేందుకు జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి,డీఎఫ్ఓ నీరజ్ కుమార్‌తో కలిసి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాల నిర్వహణ కొరకు అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య, ఆశ కార్యకర్తల వద్ద వడదెబ్బకు గురైన బాధితులకు తక్షణం ఉపశమనం కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచాలని, ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులు బయట తిరగకుండా అధికారులు, తల్లిదండ్రులు దృష్టి సారించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనుల ప్రదేశాలలో ఉపాధి కూలీలకు షామియానా, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వారసంతల వద్ద తాగునీరు ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జనాలు రద్దీగా ఉండే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాలలో పశువుల దాహం తీర్చేందుకు నీటి తొట్టెలలో ఎప్పుడు నీళ్లు ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎల్లూర్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఏడీఏ రాజులనాయుడు

బెజ్జూర్, ఏప్రిల్ 2 : మండల కేంద్రంలో మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్ఐ సంతోశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ రైతులు యాసంగిలో పండించిన వరి పంటను కొనగోలు చేయడానికి ఏర్పాటు చేసిన సదవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఏ గ్రేడు వరి రకానికి రూ.2,203/కాగా సాధారణ రకానికి రూ.2,183/- చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు ధాన్యంలో తాళు లేకుండా, తడి లేకుండా ఆరబెట్టి మట్టి పెళ్లలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రానికి తరలించి విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ అచ్చుత్ రావు, సహకార సంఘం సీఈవో వెంకటేశ్వర్ గౌడ్, సెంటర్ ఇంచార్జ్ సంజీవ్, సిబ్బంధి దేవాజి రైతులు పాల్గొన్నారు.

కౌటాల, ఏప్రిల్ 2 : కుంబారి, వీర్‌వెల్లి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాను సహకార సంఘం సీఈవో రాజేశ్ వ్యవసాయ అధికారులతో ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో సుకన్య, సెంటర్ ఇన్‌చార్జ్‌లు కుమార్, గురుదాస్ రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెంచికల్ పేట్, ఏప్రిల్ 2 : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బెజ్జూర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ రాజుల నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లూరు,కొండపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ గోపాల్ పీఏసీఎస్ సెంటర్ నిర్వాహకులు వెంకటేశ్వరగౌడ్, సం జీవ్ సిబ్బంది వెంకటేష్ మరియు రైతుల పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర.

తిర్యాణి, ఏప్రిల్ 2 : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పోందాలని ఏవో తిరుమలేశ్వర్ రైతులను కోరారు. మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఈవో బుజంగరావు, ఆదిలాబాద్ కోఆపరేటివ్ బ్యాంకు పీల్డు అధికారి హేంమంత్, బ్యాంకు సిబ్బంది, పవన్‌నంద తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, ఏప్రిల్ 2 : ప్రాథమిక వ్యవసాయ శాఖ సహకార సంఘం గురుడు పేట్ ఆధ్వర్యంలో రవీంద్రనగర్ గ్రామంలో మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం సీఈవో రాజేష్ మాట్లాడుతూ ఏ రకం వరి ధాన్యం రూ. 2,203, సాధారణ రకం వరి ధా న్యం రూ. 2,183 ఉన్నట్లు తెలిపారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

తిర్యాణి, ఏప్రిల్ 2 : మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలని మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్కశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగల్ పాలకుల పెత్తనాన్ని ప్రశ్నించి, మొగల్ పాలనకు వ్యతిరేకంగా దళిత, బహుజనులను తమ నాయకత్వంలో ఏకం చేసిన రాజ్యాధికార పోరాటాన్ని కొనసాగించిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మొగల్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపనే లక్ష్యం కాకుండా రాచరిక వ్యవస్థ నీడలు, జమిందార్లు, జాగీర్దార్ల అరాచకాలను తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొవడానికి కత్తిపట్టిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ని కొనియాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు పెరుమాండ్ల లచ్చన్న గౌడ్, మోకుదెబ్బ నాయకులు బొమ్మగోని శంకర్ గౌడ్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, పెరుమాండ్ల బాలేశ్ గౌడ్, రంగు అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మార్కశంకర్ గౌడ్

రెబ్బెన, ఏప్రిల్ 2: సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగిస్తు గౌడ కులస్థులు ఐక్యంగా ఉండాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పాపన్నగౌడ్ 314వ వర్ధంతిని నిర్వహించి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రెబ్బెన గౌడ సొసైటీ అధ్యక్షుడు తాళ్లపల్లి కిష్టాగౌడ్, మోడెం చిరంజివిగౌడ్, సర్వేశ్వర్‌గౌడ్, రాజాగౌడ్, రామన్నగౌడ్, ఉమేశ్‌గౌడ్, తిరుపతిగౌడ్, భాస్కర్‌గౌడ్, సాయికిరణ్ ఉన్నారు.

బెజ్జూర్ కు చేరుకున్న భీం దీక్షా యాత్ర

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భీం దీక్షా యాత్రికులు

బెజ్జూర్, ఏప్రిల్ 2 : అంబేద్కర్ సంఘం సిర్పూర్ అధ్యక్షుడు బసర్కార్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో కౌటాల మండల కేంద్రం నుంచి బయలు దేరి చింతలమానెపల్లి మండలం మీదుగా భీం దీక్షా యాత్ర మంగళవారం సాయంత్రం మండలానికి చేరకున్నది. ఈ సందర్భంగా యాత్రికులు మండల కేంద్రంలోని బుద్ధ విహార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగం పై అవగాహన కల్పించి త్వరలో చేట్టనున్న భీం దీక్షలో బౌద్ధ ఉపాసకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం నుంచి మండలంలోని మర్తిడి, సలుగుపల్లి, సులుగుపల్లి మీదుగా పెంచికల్ పేట మండలానికి వెళ్లారు. అదే విధంగా బుధవారం దహెగాం, కాగజ్‌నగర్, సిర్పూర్ మండలాల్లో పర్యటించి కౌటాల మండల కేంద్రానికి చేరుకోనున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీం దీక్షా యాత్రికులు పూజ్య బంతేజి శీల్ రత్న, దాగాం పత్రు, బసర్కార్ అశోక్, దుర్గం కిషోర్, దుర్గం శ్యాంరావు, ఆయా గ్రామాల ఉపాసకులు పాల్గొన్నారు.

పశువుల పాక దగ్ధం

పెంచికల్ పేట్, ఏప్రిల్ 2 : మండలంలోని చెడ్వాయి గ్రామానికి చెందిన రైతు పెంటయ్యకు చెందిన పశువుల పాక మంగళవారం విద్యుదాఘాతంతో దగ్ధమైంది. పశువుల పాక పైనుంచే విద్యుత్ వైర్లు, లోపలికి తీసుకున్నటువంటి వైరు బోర్డులో సర్కిల్ అయినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ పశువుల పాకలో రైతుకు సంబంధించిన వ్యవసాయ సామాగ్రి, పిచికారి స్ప్రే పంపులు కాలిపోయినట్లు తెలిపారు.

జాగ్రతలు పాటించాలి

కౌటాల, ఏప్రిల్ 2 : వేసవిలో ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఉపాధిహామీ కులీ లు జాగ్రతలు పాటించాలని ప్రత్యేక అధికారి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా కౌటాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఆయన ఉపాధిహామీ మరియు ఆరోగ్య శాఖ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. కూలీలు ఎండ తీవ్రత పెరగక ముందే ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంధి, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

చింతలమానేపల్లి, ఏప్రిల్ 2 : మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. సీఐ సాదిక్ పాషా మాట్లాడుతూ ప్రజలంతా శాంతియుతంగా ఉండేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి వర్గ విభేదాలు, అల్లర్లు జరగకుండా ఆయాచోట్ల అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, ఎవరైనా చట్ట విర్దుధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

కర్జెల్లిలో కార్డెన్ సెర్చ్

అనంతరం కర్జెల్లి గ్రామంలో ఎస్పీ సురేశ్ కుమార్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ సూచనలతో సీఐ సాదిక్‌పాషా ఆధ్వర్య ంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పలు ఇండ్లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఐలు నరేష్, విక్రమ్, 60 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

ఈదులవాడలో పోలీస్ కవాతు

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్పీ ప్రభాకర్‌రావు

ఆసిఫాబాద్, ఏప్రిల్2 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటర్ల అప్రతత భావం పోవడానికే పోలీస్ కవాతు చేపట్ట డడం జరుగుతుందని ఎఎస్పీ ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని రౌట సంకేపల్లి, అడ్డగట్, ఈదులావాడలో డీఎస్పీ సదయ్యతో కలసి పోలీస్ కవాతు నిర్వ హించారు. ఆయన మాట్లా డుతూ మే 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా జరుపుకోవాలన్నారు. మద్యం, డబ్బు, బహుమతుల ప్రలోభాలకు గురికావదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1950, సివిజిల్ అప్లికేషన్‌లో ఫిర్యాదులు చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ ఆసిఫాబాద్ సీఐ సతీష్ , సీఆర్పీఎఫ్ ఏసీ రాకేష్, సీఐ బద్రిప్రసాద్ , ఎస్సైలు ప్రవీ ణ్, రాజేశ్వర్, 40మంది సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

'మా భూమిని కబ్జా చేస్తున్నారు'

భూమి హక్కు పత్రాలతో కామ్రే ప్రేమ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 2 : తమ భూమిని కబ్జా చేసేందుకు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు కామ్రే ప్రేమ్‌కుమార్ (పాపయ్య), కామ్రే శంకర్, కామ్రే అమ్మక్కలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంగళవారం బాలాజీ అనుకోడలో కుటుంబ సభ్యులతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు నెలలుగా తాము సాగు చేసుకుంటున్న భూమి మాదేని కౌటాల మండలం యాపలగూడ గ్రామానికి చెందిన కామ్రే సూర్యదాస్, కామ్రే శంకరయ్యలు తమ అనుచరుతో కలిసి వచ్చి తమపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. తమ భూమి హద్దులను ట్రాక్టర్లతో చెరిపి ఆ భూమి వద్దకు ఎవరైనా వస్తే చంపుతామని బెది రింపులకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. తమకు బాలాజీ అనుకోడ శివారులో కామ్రే అమ్మక్క 65/48,65/197, కామ్రే శంకర్ 65/93/1, 65/93/2 కామ్రే ప్రేమ్ కుమార్ (పాపయ్య) 65/270ల పేర్లమీద ఈ సర్వే నంబర్లలో మొత్తం 18 ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి సంబంధించిన దస్తా వేజులు కూడా తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నాయని అన్నారు. దీనికి సంబంధించి 2020వ సంవత్సరంలో కోర్టులో కేసు వేశారని ఇప్పటికి చట్ట ప్రకారం కేసు నడుస్తున్నా మని అన్నారు. తమ భూమిలో ట్రాక్టర్లతో చదును చేయడంతో ఈ విషయమై కామ్రే శంకర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో మార్చి 23న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమపై దౌర్జ న్యం చేసి భయాభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని ప్రేమ్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ప్రధాన అర్చకుడికి పురస్కారం

రవీంద్రభారతి లో నంది పురస్కరం అందుకుంటున్న దేవర వినోద్

రెబ్బెన, ఏప్రిల్ 2: మండలంలోని ఇందిరానగర్ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ చేస్తున్న సామా జిక సేవలకు గుర్తింపుగా శిఖర ఆర్ట్స్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో నంది పురస్కరం అందించి ఘనంగా సత్కరించారు. ఇందిరానగర్ కనకదుర్గ దేవి ఆలయ ప్రధాన అర్చకులుగా ఉంటు మరోక వైపు యువసేన పేరుతో వేసవికాలంలో అంబలి పంపిణీ, నిరుపేద జంటలకు సామూహిక వివాహాలు , వైద్య శిబిరాలు, కంటి అపరేషన్లు చేయించటం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవారి చేయూత ఇవ్వటం లాంటి సేవలతో పాటు విపత్కర కరోన సమయంలో ప్రతి రోజు అన్నదానం ఏర్పాటు చేసి, నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించటం లాంటి అనేకమైన సేవలు చేయటం జరిగింది. ఇలాంటి సేవలకు గుర్తింపుగా నంది పురస్కారం అందించి సన్మానించారు.

ఇంకుడు గుంతల పరిశీలన

సిర్పూర్(టీ), ఎప్రిల్ 02 : మండలకేంద్రంలోని బెస్తవాడ, షేక్ అహ్మద్ గూడ, రైల్వే స్టేషన్ కాలనీలలో మంగళవారం డీఎల్‌పీవో సురేశ్‌బాబు, ఎంపీడీవో సత్యనారాయణతో కలసి ఇంకుడు గుంతలను, నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో చంద్రయ్య, ఎంపీవో కృష్ణమూర్తి, నాగేశ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి గుంతలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో